


క్రైస్తవ మాసపత్రిక
క్రీపావాక్యము
www.preachers training school.in
జనవరి
2026

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. సత్యస్వరూపియగు ఆత్మ - కె.జి. కుమార్
2. స్వాతంత్ర్యము - పి. చంద్రశేఖర్
3. పరిశుద్ధుల నీతిక్రియలు - డి. శ్రీధరరావు
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 147 - కె. సంధ్యారాణి
5. ప్రసంగ వ్యాసము సంఘమే క్రీస్తు శరీరమై యున్నది - కె.జి. కుమార్

## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీ చందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా
ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవవాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 29 | జనవరి 2026 | సంచిక 1


## సత్యస్వరూపియగు ఆత్మ

- డా॥ కె.జి.కుమార్

(ముందు సంచిక తరువాయి భాగం)

ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను సత్యవాక్యమును విని, నమ్మి, విశ్వసించునో అతడు క్రీస్తు శరీరమును సంఘములోనికి ఆత్మచేత నడిపించబడును (1 కొరి. 12:13). అప్పుడు ఆ వ్యక్తి ఆత్మతోను, సత్యముతోను యదార్థముగా ఆరాధించును (యోహా. 4:23,24). “ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క **ఆత్మ**వలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము” (ఫిలి. 3:3). దేవుని ఆరాధించుటకు క్రీస్తు ఆత్మగాని, పరిశుద్ధాత్మగాని అవసరము అట్లు కానియెడల అతడు ఆరాధికుడు కాడు (1 కొరి. 3:16-17, 6:19-20, 2 కొరి. 6:16). అతని ఆరాధన కయీను ఆరాధన అగును ప్రార్థించువాడు ఆత్మ కలిగి ప్రార్థించుట అవసరము (యూదా 21, 1 కొరి. 14:15,16, రోమా 8:15). ఇక పాటలు పాడువాడు ఆత్మతో అనగా ఆత్మను కలిగి పాడుట అవసరము (ఎఫె. 5:19, 1 కొరి. 14:15-16, కొల. 3:16). ఒకడు ఆరాధించినా, ప్రార్థించినా, పాట పాడినా హృదయమందు సమాధానము గలిగినవాడై అనగా ఇది మనుష్యులతోను, దేవునితోను కావలెను. లేనియెడల అతడు చేయు ఆరాధన వ్యర్థమే.

బాప్తిస్మము పొందిన వ్యక్తి ఆత్మచేత నడిపించబడినచో ఆవ్యక్తి దేవుని సిద్ధపరచబడును.(2కొ 5:5) అప్పుడు ఆత్మద్వారా దేవుని సన్నిధికి చేరును (ఎఫె. 2:18). ప్రవగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుదుము (2 కొరి. 3:18). అందులకు మన విశ్వాసము మనలో నున్న పరిశుద్ధాత్ముడు కావలి యుండును (2 తిమో. 1:14). ఒకవేళ క్రైస్తవుడు నీతిని అనుసరించి నడవకపోయిన యెడల అతడు పరిశుద్ధాత్మను ఆయనను అనుగ్రహించిన దేవుని ఉపేక్షించుచున్నాడు (1 థెస్స. 4:8). అయితే నీవు నేను దేవుని, ఆయన వాక్యమును అంగీకరించుచున్నామా? లేక మనుష్యుల బోధను మానవ కల్పిత మతశాఖల బోధయందు వుంటాయో నీకే ఎరుక?

ఏ క్రైస్తవునిలో పరిశుద్ధాత్మ నిలయముండునో ఆ వ్యక్తి నిజంగా పరిశుద్ధుడును, నీతిమంతుడును గా దేవుడు యెరిగియుండును. ఇందుకు ఈ వచనములను పరిశీలింతుము. “పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి ఎంతో నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహించుననెను” (లూకా 11:13). ఈ మాటలు ప్రభువైన క్రీస్తు తన శిష్యులతో చెప్పిన మాటలు, నేడు మనమందరము, ఆరోగ్యము కొరకో, చదువు, ఉద్యోగము కొరకు, ధనము కొరకో, మంచి భార్యలు, భర్తలు కొరకో, గృహము కొరకో, పిల్లలు కొరకో ప్రార్థించుటకద్దు గాని పాపక్షమాపణము కొరకు, దేవుని రక్షణ కొరకు, దేవుని ఆత్మకొరకు ప్రార్థించుట చూడము. ఎందుకనగా “మీలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛలనుండియే గదా? మీరాశించుచున్నారు గాని మీకు దొరకుటలేదు; నరహత్యచేయుదురు మత్సరపడుదురు గాని సంపాదించుకొనలేరు; పోట్లాడుదురు యుద్ధము చేయుదురు గాని దేవుని అడుగనందున మీ కేమియు దొరకదు. మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరకుటలేదు. వ్యభిచారిణులారా, యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా అను లేఖనము చెప్పునది వ్యర్థమని అనుకొనుచున్నారా?” (యాకో. 4:1-5). దేవుని ఆత్మ ఎవరు కలిగియుందురో వారి హృదయములో నుండి పాపసంబంధితమైన కార్యములు

సంపూర్ణముగా తొలగిపోవుట జరుగును.

1 కొరి. 6:19లో అపొ॥పౌలు కొరింథీ క్రైస్తవులకు బోధించుచూ ఇలా అన్నారు. పాపము చేయు క్రైస్తవునిలో పరిశుద్ధాత్ముడు వున్నాడన్న వివేకమును మరచి పాపము చేయుటకు తెగించి తనలో నున్న ఆత్మను దుఃఖపరచుట దుర్లభవము? వారు క్రీస్తునందు బాప్తిస్మములో లోకములనుండి, సాతానునుండి విడిపించి తన ప్రజగాను సొత్తుగా చేసుకొనెనను విషయమును మరచితిరా? “మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి” (1 కొరి. 6:19-20). కాబట్టి థెస్సలోనికలతో ఇలా అనుడు “పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెనుగాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు. కాబట్టి ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు” (1 థెస్స. 4:7-8). దేవుని ఆత్మ మనలో నుండునని ఎలాగు ఎరుగుదుము “ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన **ఆత్మ**మూలముగా తెలిసికొనుచున్నాము” (1 యోహా. 3:24). పౌలుగారు రోమా క్రైస్తవులను ఇలాగున ఉత్తేజపరచునట్లు మనము చూడగలము “దేవుని ఆత్మ మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మస్వభావము గలవారేగాని శరీర స్వభావము గలవారు కారు. ఎవడైనను క్రీస్తు **ఆత్మ** లేనివాడైతే వాడాయనవాడు కాడు” (రోమా 8:9). దీనినిబట్టి ఒక క్రైస్తవుడు పరిశుద్ధాత్మను కలిగి లేకుండా పరలోకము వెళ్ళడు ఇది నిశ్చయము.

పరిశుద్ధాత్మను కలిగియున్నామనుటకు మహత్కార్యములు సూచకక్రియలు అద్భుతము, భాషలలో మాట్లాడుట అని మతశాఖల ఆలోచన, ఈ ఆలోచన చాలా చాలా తప్పు ఎందుకనగా ప్రభువును నమ్మిన క్రైస్తవుడే అవన్నీ చేసిన యెడల ఇక ప్రభువు ఎందుకు మరియు వ్యక్తియొక్క విశ్వాస శక్తి దేనికి, ఇక రక్షణ ఏది కాబట్టి పరిశుద్ధాత్ముడు దేవుని అడుగుజాడలలో నడుచువానిని సిద్ధపరిచి నీ తండ్రియైన దేవుని ముందు నిలువబెట్టుటకు మరణము అన్నది అందరికి సమానము అయితే

పరిశుద్ధుల మరణము వేరు (కీ. 116:15, 88:47-48, సామె. 10:28).

నేడు ఈ నా వాదన కొందరికి భిన్నముగా కనిపించును. అయితే ఒక వాక్య భాగము నన్ను బలపరచును. "వారు లోకసంబంధులు గనుక లోక సంబంధులైనట్టు మాటలాడుదురు, లోకము వారి మాటవినును. మనము దేవుని సంబంధులము; దేవుని ఎరిగినవాడు మన మాటవినును, దేవుని సంబంధి కానివాడు మన మాటవినడు. ఇందువలన మనము సత్యస్వరూపమైన ఆత్మయేదో, భ్రమపరచు ఆత్మ యేదో తెలిసికొనుచున్నాము" (1 యోహా. 4:5,6). అపొ॥ యోహాను ఇలా కూడా తన 1వ పత్రికలో నాటికి మన సహోదరులను హెచ్చరించుచున్నాడు. "ఆయన ఆజ్ఞ యేదనగా- ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని, ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింపవలెననునదియే. ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన **ఆత్మ**మూలముగా తెలిసికొనుచున్నాము" (1 యోహా. 3:23-24). ఒకనిలో విశ్వాసము కలుగు విధానము వాక్యము వినుట ద్వారా "సత్యమును" సత్యము ద్వారా విశ్వాసము, విశ్వాసము ద్వారా మారుమనస్సు తద్వారా బాప్తిస్మము, బాప్తిస్మములో పాపక్షమాపణ అందువలన దేవుని ఆత్మ పొందు జ్ఞానమును దానిద్వారా సత్యారాధనలోనికి, క్రీస్తులోనికి ఆత్మచేత నడిపింపబడును. అట్లు క్రమమైన విధానములో నిత్యజీవమునకు ఆ ఆత్మ ద్వారా స్థిరపర్చబడి దేవుని సన్నిధానములో సదాకాలము జీవింతుము (1 థెస్స. 4:17).

(సమాప్తం)

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

# స్వాతంత్ర్యము

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులందరికి యేసుక్రీస్తు ఘనమైన నామమున అందరికీ వందనములు. ప్రతి మనిషి స్వాతంత్ర్యమును కోరుకొంటాడు. స్వాతంత్ర్యము అనగా స్వేచ్ఛ లేక స్వతంత్రత అని అర్థము. స్వాతంత్ర్యము రెండు రకములు కలవు. 1) బాహ్య స్వాతంత్ర్యము 2) అంతరంగ స్వాతంత్ర్యము. బాహ్య స్వాతంత్ర్యము కేవలము శరీర సంబంధమైనది-ఇది తాత్కాలికమైనది. అంతరంగ స్వాతంత్ర్యము ఇది ఆత్మసంబంధమైనది-ఇది శాశ్వతమైనది. దొంగతనము, లంచము పుచ్చుకొనుట, బస్సులలో, ట్రైన్‌లలో టికెట్ లేకుండా ప్రయాణించుట ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించకపోవుట అది స్వేచ్ఛ కాదు.

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో-మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా వారు- మేము అబ్రాహాము సంతానము, మేము ఎన్నడును ఎవనికిని దాసులమై యుండలేదే; మీరు స్వతంత్రులుగా చేయబడుదురని యేల చెప్పుచున్నావని ఆయనతో అనిరి" (యోహాను 8:31-33).

"సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవారై యొకనికొకడు దాసులై యుండుడి" (గలతీ 5:13).

"ధర్మశాస్త్రమంతయు-నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది. అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించినయెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి." (గలతీ 5:14,15).

మనిషి మొదటినుంచి స్వేచ్ఛకోసం చూస్తున్నాడు. చాలామందికి స్వేచ్ఛ లభించినపుడు ఆ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకొనుచున్నారు. బ్రిటిష్‌వారు 1858 నుండి 1947 వరకు మన భారతదేశమును వారు పాలించారు. బ్రిటిష్‌వారు భారతీయులను

అణచివేశారు. మన సంపదలను, సహజనవరులను దోచుకున్నారు మరియు ఈస్ట్ ఇండియా కంపెనీవారు భారతీయులను ప్రపంచములోని వివిధ ప్రాంతాలకు బానిసలుగా తీసికొని వెళ్ళారు. అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్‌వారితో పోరాడి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యములను తీసికొని వచ్చారు. ఈ స్వేచ్ఛావాయువును మనకందించుట కొరకు అనేకమంది ప్రాణార్పములు చేయవలసి వచ్చినది.

బైబిల్ చరిత్రలో ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో బానిసలుగా జీవించిరి. 400 సం॥ములు కట్టుబానిసలుగా జీవించిరి. ఇశ్రాయేలీయులచేత ఐగుప్తీయులు కఠినముగా సేవ చేయించుకొని వారి ప్రాణములను విసికించిరి (నిర్గమ 1:13-14, ఆది 15:13-14). ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టిపనులనుబట్టి నిట్టూర్పులు విడుచుచు మొర్రపెట్టుచుండగా, తమ వెట్టిపనులనుబట్టి వారు పెట్టిన మొర దేవునియొద్దకు చేరెను (నిర్గమ 2:23-25). దేవుడు ఇశ్రాయేలీయులను విడిపించుటకు మోషేను పంపించెను.

దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు దేశబానిసత్వము నుండి విడిపించి పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించెను. ఇతడు ఐగుప్తులోను, ఎఱ్ఱసముద్రములోను, నలువదిఏండ్లు అరణ్యములోను మహత్కార్యములను సూచక క్రియలను చేసి వారిని తోడుకొని వచ్చెను. నావంటి యొక ప్రవక్తను దేవుడు మీ సహోదరులలో మీకు పుట్టించును అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషే యితడే. సీనాయి పర్వతముమీద తనతో మాటలాడిన దేవదూతతోను మన పితరులతోను అరణ్యములోని సంఘమందు ఉండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనినవాడితడే (అపొ.కా. 7:36-38).

## I. పాపపు బానిసత్వము నుండి విడిపించబడినవారు

**1. <u>సమరయ స్త్రీ</u>:-** యేసుప్రభువు సమరయ మార్గమున వెళ్ళవలసి వచ్చెను. గనుక యాకోబు తన కుమారుడైన యోసేపుకిచ్చిన భూమి దగ్గరనున్న సమరయలోని సుఖారను ఒక ఊరికి వచ్చెను. అక్కడ యాకోబు బావి యుండెను గనుక యేసు ప్రయాణమువలన అలసియున్న రీతినే ఆ

బావియొద్ద కూర్చుండెను; అప్పటికి ఇంచుమించు పండ్రెండు గంటలాయెను. సమరయస్త్రీ ఒకతె నీళ్ళు చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు-నాకు దాహమునకిమ్మని ఆమెనడిగెను. ఆ సమరయ స్త్రీ-యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని యేలాగు అడుగుచున్నావని ఆయనతో చెప్పెను. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు . . . . . . అప్పుడా స్త్రీ-అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను. మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురని ఆయనతో అనగా యేసు ఆమెతో ఇట్లనెను. అమ్మ, ఒక కాలమున వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతముమీదనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము; మీరు మీకు తెలియనిదానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసినదానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది. అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించుకాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చే యున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు (యోహా. 4:4-23).

నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీయొక్క మాటనుబట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి ... నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి (యోహాను 4:39, 41-42). సమరయ స్త్రీ మెస్సీయ ఈ లోకమునకు వచ్చెనని తెలిసికొనినది.

2. <u>జక్కయ్య</u>:- సుంకపు గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య యేసు ఎవరోయని చూడగోరెను గాని, పొట్టివాడైనందున జనులు గుంపు కూడియుండుటవలన చూడలేకపోయెను. అయినను అతడు నిరాశపడక యేసు ఆ త్రోవను రానైయుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి, ఆయనను చూచుటకు ఒక మేడిచెట్టెక్కెను. యేసు ఆ చోటికి వచ్చినప్పుడు, కన్నులెత్తి చూచి-జక్కయ్య త్వరగా దిగుము, నేడు నేను నీ యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా అతడు త్వరగా దిగి సంతోషముతో

ఆయనను చేర్చుకొనెను. ప్రియమైన పాఠకులారా (1) జక్కయ్య సహజముగా శరీరరీత్యా పొట్టివాడు (పొట్టివాడైనందున) (2) జనులు గుంపుకూడి యుండుటవలన యేసును చూడలేకపోయెను.

ప్రియమైన మిత్రులారా జక్కయ్య తన పొట్టితనమును లెక్కచేయలేదు, జనులు అడ్డుగా ఉన్నప్పటికి నిరాశచెందక పరుగెత్తి మేడిచెట్టు ఎక్కెను. యేసును సంతోషముతో తన ఇంట చేర్చుకొనెను. క్రీస్తు బోధను అతడు విని, గ్రహించి రెండు గొప్ప తీర్మానములు తీసికొనెను. 1) ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను 2) నేను ఎవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనిన యెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను. అందుకు యేసు-ఇతడును అబ్రాహాము కుమారుడే ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను (లూకా 19:1-10). ఈ విధముగా జక్కయ్య పాపముల నుండి క్రీస్తు ద్వారా విడిపించబడి స్వాతంత్ర్యము పొందెను. క్రీస్తుతో కలసి జీవించుటకు అతడు సరియైన నిర్ణయమును, సరియైన సమయమున తీసికొని ధన్యుడయ్యెను (1 తిమో. 2:3-4).

3. <u>నడుము వంగిన స్త్రీ</u>:- విశ్రాంతి దినమున ఆయన (క్రీస్తు) యొక సమాజ మందిరములో బోధించుచున్నప్పుడు పదునెనిమిది ఏండ్ల నుండి బలహీనపరచు దయ్యము (దురాత్మ) పట్టిన ఒక స్త్రీ అచ్చట ఉండెను. ఆమె నడుము వంగిపోయి యెంత మాత్రమును చక్కగా నిలువబడలేకుండెను. యేసు ఆమెను చూచి, రమ్మని పిలిచి అమ్మా, నీ బలహీనత నుండి విడుదల పొందియున్నావని ఆమెతో చెప్పి ఆమెమీద చేతులుంచగానే ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమపరచెను (లూకా 13:10-13). ఇదిగో పదునెనిమిది ఏండ్ల నుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతి దినమందు ఈ కట్లనుండి విడిపింపదగదా? అని సమాజ మందిరపు అధికారితో యేసు చెప్పెను (లూకా 13:14-16).

ఈనాడు సాతాను కొందరిని చెడ్డతలంపులతో (negetive thoughts)

నైతిక, సామాజిక వ్యతిరేక ఆలోచనలలో బంధించి నాశనము చేయుచున్నాడు. ఈనాడు యువతీ యువకులు చూడకూడనివి చూచి, వినకూడనివి విని తమ శరీరములను తమ ఆలోచనలను అపవిత్రము చేసికొని సాతాను చెరలో ఉంటున్నారు.  ఈ పాపపు సంకెళ్ల నుండి మనలను విడిపించి నిజమైన స్వతంత్రులుగా చేయువాడు క్రీస్తుప్రభువు ఒక్కడే.

4. <u>బేతెస్డ కోనేటివద్ద వ్యాధిగల మనుష్యుడు</u>:- యెరూషలేములో గొఱ్ఱెల ద్వారము దగ్గర, హెబ్రీ భాషలో బేతెస్ధ అనబడిన యొక కోనేరు కలదు. దానికి అయిదు మంటములు గలవు.  ఆయా సమయములను దేవదూత కోనేటిలో దిగి నీళ్లు కదలించుట కలదు.  నీరు కదలింపబడిన పిమ్మట, మొదట ఎవడు దిగునో వాడు ఎట్టి వ్యాధి గలవాడైనను బాగుపడును, గనుక ఆ మంటపములలో రోగులు, గ్రుడ్డివారు, కుంటివారు, ఊచకాలు చేతులు గలవారు, గుంపులుగా పడియుండిరి.  అక్కడ ముప్పది ఎనిమిది ఏండ్ల నుండి వ్యాధిగల యొక మనుష్యుడుండెను.  యేసు వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహుకాలము నుండి ఆ స్ధితిలో నున్నాడని యెరిగి-స్వస్థపడగోరుచున్నావా అని వానినడుగగా ఆ రోగి-అయ్యా, నీళ్లు కదలింపబడినప్పుడు నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చునంతలో మరియొకడు నాకంటె ముందుగా దిగునని ఆయనకు ఉత్తరమిచ్చెను.  యేసు నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుమని వానితో చెప్పగా వెంటనే వాడు స్వస్థత నొంది తన పరుపెత్తుకొని నడిచెను (యోహాను 5:1-9).  38 సం॥ల నుండి వ్యాధి మరియు పాపము అనే బానిసత్వములో బంధించబడినవానిని క్రీస్తు విడిపించి స్వతంత్రునిగా చేసెను.

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో-మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా" (యోహాను 8:31-32).

మీరు పాపపు దాస్యము నుండి విమోచింపగోరినచో దేవుని వాక్యమును విని, విశ్వసించి మీ పాపముల విషయమై మారుమనస్సు పొంది యేసుక్రీస్తు నిజమైన

దేవుని కుమారుడని మనుష్యుల యెదుట మీ నోటితో ఒప్పుకొని, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది స్వతంత్రులుకండి.

ప్రియమైన సహోదరి, సహోదరులారా మీ గ్రామములలో/పట్టణములలో మీ బంధువులు, మిత్రులలో యౌవ్వనస్థులు, యౌవ్వనరాండ్రు దేవునిని గూర్చి/బైబిలును గూర్చి నేర్చుకొనగోరినచో డా॥కె.జి.కుమార్‌సార్‌గారిచే కాకినాడ తూరంగిలో స్థాపించబడిన పి.టి.బైబిల్ కాలేజిలో ఉచితముగా బైబిల్ తర్భీదునిచ్చుచున్నారు కనుక ఆలశించినా ఆశాభంగం వెంటనే మీరు ఈ ఫోనె నెంబరును **9849031095** డా॥కె.జి.సార్‌గారిని సంప్రదించి మీ సీటు రిజర్వు చేసుకోండి. **2026** మార్చి **3,4,5** మంగళ, బుధ, గురువారములలో జరిగే **35**వ వార్షిక ఉపన్యాస కూడికలకు ఇప్పటి నుండి సిద్ధపడండి. మీ అందరికి శుభములు కలుగును గాక మీకు నా వందనములు.

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

## "పరిశుద్ధుల నీతిక్రియలు"

<u>**మూలవాక్యము:**</u> ప్రక. 19:8

<u>**పరిచయము:**</u>

ప్రభువునందు ప్రియమైన "కృపావాక్యము" పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. ఈ నెల సంచికలో మనము ధ్యానించబోయే అంశము పరిశుద్ధుల నీతిక్రియలు అను అంశమును మనము నేర్చుకుందాము.

ముందుగా పరిశుద్ధులు అనగా ఎవరు అని మనము గ్రహించనట్లయితే "బాప్తిస్మము పొందినవారు" 1 తిమో. 1:2 వీరిని పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారు అందురు.

### I. దేవుని కొరకు జీవించుట. ప్రక. 19:1,5

**A.** పరిశుద్ధత, పవిత్రత, యదార్థత కలిగి దేవుని కొరకు జీవించుట (హెబ్రీ 12:14) పరిశుద్ధత లేకుండా ఎవడు ప్రభువును చూడలేడు. యదార్థముగా ఆరాధించి దేవుని కొరకు జీవించువారు దేవునికి కావాలి (యోహా. 4:23-24).

**B.** సమస్త దుష్టత్వమునకు దూరముగా ఉండుట (ఎఫె. 4:31). ఇహలోక మాలిన్యము అంటకుండా దుర్నీతికి, దుష్టత్వమునకు దూరముగా ఉండి దేవుని కొరకు జీవించువారై యుండాలి.

**C.** దేవుని చిత్తమునకు లోబడి దేవుని కొరకు జీవించుట (మత్త. 7:21). "పరలోకమునందు నా తండ్రి చిత్తమును" చేయువాడే అని యేసుక్రీస్తు ప్రభువువారు చెప్పెను.

## II. దేవుని మహిమపరచుట. ప్రక. 19:1,7

**A.** యిరువది నలుగురు పెద్దలు సాగిలపడి ప్రభువును స్తుతించుడి ఆయనకే నమస్కారము చేసిరి. ప్రక. 19:4

**B.** దేవుని ఘనపర్చుట మహిమపర్చుట. 7 వ.

**C.** రక్షణ, మహిమ ప్రభావములు మన దేవునికే చెల్లును. ప్రక. 19:1

**D.** వాక్యము చదువుట ద్వారా, ప్రకటించుట ద్వారా, ప్రార్థన చేయుట ద్వారా ప్రతి ఆదివారము ఆరాధన జరిపించుట ద్వారా వాక్యానుసారముగా జీవించుట ద్వారా దేవుడు మహిమపర్చబడును. ఇవి "పరిశుద్ధుల నీతిక్రియలు"

## III. శ్రమలను సహించుట. ప్రక. 3:12

**A.** ప్రతి క్రైస్తవుడు మరణమువరకు నమ్మకముగా ఉండాలి. ప్రక. 2:10

**B.** విశ్వాసమును కాపాడుకోవాలి. 2 తిమో. 4:6

**C.** మంచి పోరాటము పోరాడాలి. 4:7

**D.** లోకాశలను జయించాలి. 1 యోహా. 2:15

**E.** రాకడవరకు ఓపిక కలిగియుండుడి. యాకోబు 5:7-8

## IV. రాకడకొరకు సిద్ధపడి యుండుట. ప్రక. 19:7

**A.** గొఱ్ఱెపిల్ల వివాహ సమయము వచ్చియున్నది. 7 వ.

**B.** ఆర్భాటముతోను ప్రధాన దూత బూర శబ్దముతో ప్రభువు వచ్చును. 1 థెస్స. 4:16

**C.** క్రీస్తును ఎదుర్కొనుటకు బుద్ధిగల కన్యకలవలె సిద్ధపడి యుండుట. మత్త. 25:1-13

## V. "ఇతరులకు సువార్త ప్రకటించి క్రీస్తువైపుకు త్రిప్పుట"

**A.** సర్వలోకమునకు సువార్త ప్రకటించాలి. మార్కు 16:15-16

**B.** బుద్ధిమంతులవలే జీవించుట. దాని. 12:3. అనగా అనేకులను క్రీస్తువైపు త్రిప్పుట పరిశుద్ధుల నీతిక్రియ

**C.** పాపిని చూచి తప్పు మార్గము నుంచి మళ్ళించుట. యాకోబు 5:20

**D.** అగ్నిలో నుండి కొందరిని రక్షించుట. యూదా 1:23. ఇవియు "పరిశుద్ధుల నీతిక్రియలు"

## VI. శరీర క్రియలను విసర్జించి ఆత్మీయ ఫలములు కలిగియుండుట. గలతీ 5:19-22

**A.** ఇక్కడ చెప్పబడిన శరీర క్రియలను విసర్జించాలి. 19 వ.

**B.** ఆత్మీయ ఫలములు కలిగియుండాలి. 22 వ.

**C.** సత్క్రియలు ఓపికతో చేయువారై యుండాలి. 1 తిమో. 6:18-19

**D.** వాస్తవమైన జీవము కొరకు సంపాదించుకొను నిమిత్తము తమకొరకు మంచి పునాది వేసుకొనువారు.

ఇవన్నియు పరిశుద్ధుల నీతిక్రియలుగా మనము పేర్కొనవచ్చును. 2026లో మన నీతిక్రియలు ఏమై యున్నవి? ప్రభువుకు యోగ్యమైన జీవితము జీవించువారముగా ఉన్నామా మన నీతిక్రియలు దేవుడు ఆజ్ఞాపించినవాటిని చేయుచున్నామా గమనించి జీవించవలెనని వాక్యము ద్వారా మిమ్మును హెచ్చరించుచు నన్ను నేను హెచ్చరించుకొనుచు మనము అందరము ప్రభువు కొరకు నీతిక్రియలు కలిగియుండాలి అని కోరుచు ప్రభువునందు మీ ప్రియసహోదరుడు. దేవుని కృప అందరికి తోడై యుండును గాక. ఆమెన్.

అందరికి వందనములు

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-147

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు మరి ముఖ్యముగా నూతన సంవత్సర శుభాకాంక్షలు.

భక్తిలో భాగముగా మనం ప్రార్థనను గురించి, బైబిలు పఠనము చేయుటను గురించి నేర్చుకొని యున్నాము. ఈ నెల భక్తిలో భాగంగా మాదిరికరమైన క్రైస్తవ జీవితమును గూర్చి నేర్చుకొందాము.

వారి పాదములు కడిగి తన పైవస్త్రము వేసికొనిన తరువాత, ఆయన మరల కూర్చుండి - నేను మీకు చేసిన పని మీకు తెలిసినదా? బోధకుడనియు ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు; నేను బోధకుడను ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే. కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని ( యోహాను 13:12-15).

ప్రియులారా ప్రభువువారు ఇచ్చట శిష్యుల పాదములు కడిగి వారికి మాదిరి కనబరచారు. చాలామంది ఈ వచనభాగమును తప్పుగా అర్థంచేసుకొని కొన్ని సంఘాలవారు నెలకో లేక 6 నెలలకో ఒకరి పాదములు ఒకరు కడుగుకొని, బయటకు వచ్చిన తరువాత ఒకరిమీద ఒకరు అసూయలు దూషణ మాటలు మామూలే. కానీ ప్రభువు అలాగున చెప్పలేదు. ఆయన తగ్గింపు స్వభావాన్ని ఇక్కడ కనపరిచారు.

ప్రియులారా ఆయన దేవుని కుమారుడై యుండి, దేవుడై యుండి ఎంతగా తగ్గించుకొన్నాడో ఆలోచన చేస్తే చాలా ఆశ్చర్యమేస్తుంది.

మనమైతే మనతోటి సహోదరులకు కూడా సహాయము చేయుటకు వెనుకడుగు వేస్తు వుంటాము ఇంక పరిచర్య ఏం చేస్తాము. కానీ ప్రభువువారు పరిచర్యలో కూడా ఆయన మాదిరిని చూపించారు. ఈ నాటి క్రైస్తవులలో కొందరు వారం వారం చర్చికి వస్తారు కానీ మాదిరికరమైన క్రైస్తవజీవితము వుండదు.

ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు; మేము మీలో ఎవనికిని భారముగా ఉండకూడదని ప్రయాసముతోను కష్టముతోను రాత్రింబగళ్లు పనిచేయుచు జీవనము చేసితిమి. మీరు మమ్మును పోలి నడుచుకొనవలెనని మమ్మును మేము మాదిరిగా కనుపరచుకొనుటకే యీలాగు చేసితిమి గాని, మాకు అధికారములేదనిచేయలేదు (2 థెస్స. 3:8,9).

ప్రియులారా అ.పొ. పౌలుగారు ఆయన కష్టపడి డేరాలు కుట్టి ఆ వచ్చిన ఆదాయముతోనే తన అవసరతలు తీర్చుకున్నాడు కానీ ఎవనిమీదను భారంగా వుండలేదు. ఒక ప్రక్క ఆయన వృత్తిని కొనసాగిస్తూనే మరొక ప్రక్క సువార్తను ప్రకటించేవాడు. ఆయన ప్రభువుచేత పట్టబడిన తరువాత ఆయన జీవితాన్నే మనకు మాదిరిగా వుంచారు.

ప్రియులారా మరి మనమెవరికి మాదిరిగా ఉంటున్నామో ఒక్కసారి ఆలోచన చేయాలి. మన కుటుంబములో వారికి మనం మాదిరిగా వుంటున్నామా, మన సంఘంలో వున్నవారికి మాదిరిగా వుంటున్నామా అని ఆలోచన చేయాలి?

మన జీవితంలో మనమెవరికిని మాదిరిగా లేకపోయినట్లయితే అది వృధానే అవుతుంది. అటువంటి జీవితంవలన ఇటు మనకు ప్రయోజనముండదు అలాగుననే ఇతరులకు ప్రయోజనముండదు. వారం వారం చర్చికి వెళ్లి అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నప్పటికి మనలో మార్పు లేకపోతే ప్రయోజనము వుండదు.

ఏదో మ్రొక్కుబడిగా వెళ్లుచున్నాము, వస్తున్నాము అంతే అంతకు మించి ఏమి లేదు. ఒక ఆదివారము దైవజనులు చాలా చక్కటి మాటను చెప్పారు.

కొన్ని జంతువులు ఎలాగునైతే అవి తిన్నవాటిని తిరిగి తెచ్చుకొని నెమరువేస్తాయో అలాగుననే క్రైస్తవులమైన మనము కూడా దేవుని వాక్యము నెమరువేసుకోవాలని ఈ మాటలు నన్ను ఎంతగానో ఆలోచింపచేసాయి. నిజమే కదా మనము వాక్యము విని విడిచిపెడితే అది నిష్ప్రయోజనము కానీ అదే వాక్యమును మనము ధ్యానిస్తూ, మనలో వున్నటువంటి లోపాలను సరిచేసుకుంటేనే మన ధన్యత.

కనుక ప్రియులారా మనము యేసుప్రభువును మాదిరిగా పెట్టుకొని మన జీవితాలను కొనసాగిస్తే అది చాలా మేలుకరము అదే విధముగా అ.పొ. పౌలుగారు కూడా ఒకప్పుడు దేవుని ప్రజలను హింసించిన వ్యక్తే ఆయన మారిపోయిన తరువాత

ప్రభువుకొరకు ప్రాణమిచ్చుటకు కూడా సిద్ధపడినాడు అంటే ఆయనలో ఎంత మార్పు వచ్చిందో మనము చూడవచ్చును.

దేనికొరకు ఈ ప్రయాస అంటే నిత్యజీవము కొరకు దేవునితో యుగయుగములు, తరతరములు సంతోషముగా వుండుట కొరకే ఆయన ఈ భూమిమీద అంత ప్రయాసపడ్డాడు. కనుక ప్రియసోదరీ మరి మన ప్రయాస ఎవరికోసమో ఒక్కసారి ఆలోచన చేసి, ప్రభువులాంటి మరియు పౌలులాంటివారిని మాదిరిగా పెట్టుకొని ముందుకు సాగుదాం.

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

## సంఘమే క్రీస్తు శరీరమై యున్నది
## Christ body is the Church

ఈ phrase అనగా పదబంధము, అనగా మనము మన పాఠమునకు ఇచ్చిన టైటిలుఆత్మసంబంధమైన సారూప్యత తెలుపుచున్నది భౌతికమైతే కాదు. సంఘము (ప్రజలకు)నకు క్రీస్తుకు గల ఆత్మీయసంబంధమైన వర్ణన. దీని వివరణ ఏమనగా క్రీస్తుకు సంఘమునకు గల సంబంధము ఇంకను చూచినట్లయైన సంఘము ఏ విధముగా క్రీస్తునందు ఐక్యమై యున్నదో (భార్య భర్త నందు ఐక్యమైనట్లు) దీనిని విడదీయలేము మరియు సంఘ సభ్యులు ఏ విధముగా క్రీస్తు శరీరముపై ఆధారపడియున్నారో ఆ అనుబంధము తెలియజేయుచున్నది.

1) క్రీస్తు శరీరమని బైబిలులో సాధారణముగా వాడబడినది.

ఇది క్రొత్త నిబంధనలో metaphor అనగా <u>రూపకాలంకారము</u> అనునది ఊహాత్మకమైన. నీవు బాప్తిస్మనందు క్రీస్తు ధరించు కొందువు ఎట్లనగా వివాహమునందు స్త్రీ పురుషుని ధరించునట్లు. నీతి సత్యములు కలసివున్నట్లు అలాగుననే పాప మరణము కలసివున్నట్లు.

2) కేథలిక్కు విధానములో సంఘము క్రీస్తుయొక్క మాయా శరీరమని నమ్ముదురు.

3) సంఘము క్రీస్తు సంఘమని ఎందుకు పిలుచుచున్నామనగా క్రీస్తు సంఘమునకు శిరస్సుగాన క్రైస్తవులు క్రీస్తులో సంఘముయొక్క పనులు చేయడానికి

పిలువబడితిమి. భార్య అవసరమును భర్త తీర్చునటుటల సంఘఅనసరతలను క్రీస్తు తీర్చును కదా!

4) కాలము సంపూర్ణతకు వచ్చువరకు సంఘము దేవుని మనస్సులో మర్మముగా దాచబడినది. అయితే దానిని పౌలుకు తెలిపిన మర్మము. ఎఫె. 2:11-22,33.ఎఫె 3:8.

5) సంఘమును గూర్చి చాలా లోతైన జ్ఞానము బోధింపబడినది. 1 కొరి. 12:12,13 మరియు 27.

6) ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది. ఎఫె. 1:23

7) మానవ శరీరము అనేక అవయవములున్నను ఒకే శరీరముగా ఎలాగు పిలుచుచున్నాము అలాగునే సంఘములో అనేకమంది యున్నను ఒకే శరీరముగా పిలుచుచున్నాము. 1 కొరి. 12:12

## Christ Body is the Church

1) దేవుడు తాను సృష్టించికొన్న ప్రజలయొక్క సమూహము క్రీస్తు సంఘము. యాకో. 1:18 తీతు 3:5

2) సంఘము దేవుని ఇల్లు. హెబ్రీ. 3:6 ఇంటిపైన అధికారిగా నున్నవాడు క్రీస్తు

3) సంఘమునకు శిరస్సు క్రీస్తు. ఎఫె. 1:23

4) ఆ సంఘము ఆయన శరీరము. ఎఫె. 1:23

5) సంఘముయొక్క సంపూర్ణత క్రీస్తు. ఎఫె. 1:23

6) సంఘమను శరీరము శిరస్సు. కొల. 1:18-20
   అను అనగా He is the Head. ఇంక ఎవ్వరు కాదు అనగా మానవమాత్రులు కారని భావము ఎవరి దేవత్వ సంఘమునందు నివసించుచున్నారో. కొల. 2:9

7) మనలో (క్రైస్తవులతో) క్రీస్తు సంబంధము
   ఎ) మనలను విమోచించుటచే. ఎఫె. 5:25-29
   బి) తన పవిత్రమైన రక్తమిచ్చుకొన్న ప్రజలము. అపొ.కా. 20:28
   సి) మనలను పవిత్రపర్చుచున్నాడు. ఎఫె. 5:26-27

8) మనము ఆయన శరీరములోని సభ్యులము

ఎ) మన విశ్వాసమే మనలను చేర్చును. అపొ.కా. 2:41

బి) ప్రభువే మనలను చేర్చుచుండెను. అపొ.కా. 2:47

సి) ఆయన తన వాక్యముతో పోషించుచుండెను. ఎఫె. 4:15,16

డి) మన ఆరాధన కృతజ్ఞతలు చెప్పుట. అపొ.కా. 20:7

9) సంఘము ఒక సంస్థగా

ఎ) పెద్దల అధికారము క్రిందవున్నవారము. 1 తిమో. 3:1-7 (లోబడి వుండుట)

బి) ~~ఈ~~ సంఘ ప్రపంచమునకు సువార్త చాటుట. మత్త. 28:18-20 (బాధ్యత)

సి) విశ్వాసుల క్షేమాభివృద్ధి. ఎఫె. 4:11-15 (నిత్యాభివృద్ధి)

డి) అక్రమదారులను క్రమపర్చుట. 2 కొరి. 13:1-10 (క్రమశిక్షణ)

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## నెలసరి స్టైఫండ్ రూ.1000

## అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

క్రీస్తుని పరిచర్య

# నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్

# (ప్రతి నెల ఆఖరివారము)

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు,

అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

**కోర్స్ కాలపరిమితి : 2 సం॥లు**

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**నెలసరి స్టైఫండ్ రూ. 1000**

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొని రావలెను**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**


**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి
# గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు
## (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 2 సం॥లు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి తీసుకొన్నట్లయితే 1వ సెమిస్టర్ బుక్స్ రూ.750 అగును లేక ఈ దిగువ నెంబర్‌కి రూ.850 పే చేసిన యెడల మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు. దీనికి ఎటువంటి స్టైఫండ్ ఇవ్వబడదు.

**Phone Pay or Google Pay**
**9441754711 Devisetti Sathish Naidu**
**మరియు మీ అడ్రస్ వాట్సప్‌లో పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము. గురువారం మధ్యాహ్నంతో పరీక్షలు అగును. మధ్యాహ్నం భోజనము చేసి వెళ్ళిపోవచ్చును.